రైతు రుణమాఫీ ఇంకెప్పుడు?

ఘట్‌కేసర్ రైతు సహకార సొసైటీ సమావేశంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

- రైతు సహకార సంఘం సమావేశంలో రైతులు నిలదీత
- ఆందోళన చేసిన బీజేపీ నేతలు, రైతులు

ఘట్‌కేసర్,సెప్టెంబర్25: ఘట్‌కేసర్ రైతు సహకార సొసైటీ సమావేశం స్థానిక నారాయణ గార్డెన్‌లో చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ సమావేశంలో రుణమాఫీ ఇంకెప్పుడు చేస్తారని రైతులు,రైతు నాయకులు అధికారులను నిలదీశారు. అనంతరం వారు ఆందోళన చేపట్టారు. ఈ సమావేశంలో మేనేజర్ రత్న జయప్రకాశ్ చదివి వినిపించిన సొసైటీ నివేదిక అనంతరం రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం చెప్పిన ప్రకారంగా రైతులందరికీ రుణమాఫీ కాలేదన్నారు. అనంతరం బీజేపీ నాయకులతో కలిసి రైతులు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రాంరెడ్డి వివరణ ఇచ్చే విషయంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నాయి. రైతులు, నాయకులను నిలదీస్తూ వేదిక ముందుకు రావడంతో పోలీసులు నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులకు,సొసైటీ చైర్మన్‌కు వాగ్వాదం జరిగింది.

ప్రొటోకాల్‌ను పాటించడంలేదు

సమావేశానికి హాజరైన కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్‌ను వేదికపై ఆహ్వానించగా బీజేపీ నాయకులు అభ్యతరం తెలిపారు. అధికార పార్టీ నాయకులను వేదికపై ఎందుకుపిలుస్తున్నారని నిలదీశారు. దీంతో జంగయ్య యాదవ్ వేదికపైకి వెళ్లకుండా రైతుల వద్ద కూర్చోవడంతో సమావేశం కొనసాగింది.

అర్హులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంది

సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి,నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం త్వరలో రుణమాఫీ చేస్తుందని అన్నారు. ఘట్‌కేసర్ రైతు సొసైటీలో ఇప్పటికే 1230 మంది రైతులకు దాదాపు రూ.7కోట్లకు పైగా ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులు సిద్ధంగా ఉన్నాయిని తెలిపారు. సొసైటీ సభ్యులైన మరో 20 మంది రైతులు ఎన్ఆర్ఐలు కావడంతో మాఫీ ఆలస్యం అవతుందని వివరణ ఇచ్చారు. త్వరలో ఇక్కడి రైతులందరికీ రుణమాఫీ డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా సహకార సంఘాల అధికారి వెంకట్‌రెడ్డి,ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పావని,డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మచ్చ బొల్లారం డివిజన్ రాయల్ ఎన్‌క్లేవ్, ధర్మాకాలనీవాసులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 25: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ రాయల్ ఎన్‌క్లేవ, ధర్మ కాలనీలలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయల్ ఎన్‌క్లేవ్, ధర్మా కాలనీలలో ఓపెన్ నాలాకు మరమ్మతులుచేసి నాలా పైన స్లాబ్ వేయిస్తామని అన్నారు. స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ, నల్లా కనెక్షన్‌లతో పాటు నీటి సరఫరాను మెరుగు పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సరసింహ రెడ్డి, ప్రదీప్, నాగి రెడ్డి, మహిపాల్ రెడ్డి, చంద్రశేఖర్, అనిల్‌రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లలో ఖాళీలను భర్తీ చేయాలి

ఈవీ.నర్సింహారెడ్డిని కలిసి వినతిపత్రం ఇస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, సెప్టెంబర్ 25: ఉప్పల్ నియోజకవర్గంలోని పాఠశాలల్లో టీచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఐఏఎస్ అధికారి ఈవీ.నర్సింహారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే బుధవారం స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు స్కూళ్లలో అదనపు తరగతి గదులు నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. తన దృష్టికి తెచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, గంధం నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

రాజీవ్‌గృహకల్ప కాలనీలో పరిసరాలను శుభ్రం చేస్తున్న చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

మేడ్చల్‌కలెక్టరేట్, సెప్టెంబర్ 25: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్ అన్నా రు. స్వచ్ఛత హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం ము న్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీ 1, 2, 3వ వార్డులో తడి, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు.అంతకు ముందు పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగమణి, కౌన్సిలర్లు నానునాయక్, సుజాత, అధికారులు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడుతాం

నాగారం శిల్పానగర్‌లో ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 25: ప్రతి వార్డులో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 6, 7వ వార్డుల్లోని శిల్పనగర్ కాలనీలో రూ. 20 లక్షలతో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులను బుధవారం చైర్మన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, సబితా ఆంజనేయులుగౌడ్, డీఈ రఘు, నాయకులు ఆంజనేయులుగౌడ్(అంజన్న), కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

1 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు

వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, వయోవృద్ధులు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 25: అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 25 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి యం,కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈనెల 26న వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధులకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, 27న వాకతాన్ ర్యాలీ, 28, 29న తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు, 30న అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలో గ్రాండ్ పేరెండ్స్ డే నిర్వహణ, అక్టోబర్ 1న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

ఆలయ భూమిని కాపాడాలి

శామీర్‌పేట, సెప్టెంబర్ 25 : ఆలయ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని ఉద్దెమర్రి గ్రామస్తులు కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఉద్దెమర్రి గ్రామ పరిధిలోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయానికి సర్వే నంబర్ 271లో దాదాపు 2 ఎకరాల భూమి ఉందన్నారు. ఆ భూమిని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆ భూమిని కాపాడి గుడికే చెందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డికి వనతి పత్రాన్ని అందజేస్తున్న ఉద్దెమర్రి గ్రామస్తులు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల పట్టాల సాధనకు కృషి

ఉప్పల్ నియోజకవర్గం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సమావేశం సందర్భంగా రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజును శాలువాలతో సత్కరిస్తున్న జిల్లాకమిటీ ప్రతినిధులు

కాప్రా, సెప్టెంబర్ 25: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లపట్టాలు ఇప్పించడానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కృషిచేస్తుం దని, అందుకోసం జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి సూచించారు. బుధవారం మల్లాపూర్‌లోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో యూనియన్ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉప్పల్ నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశానికి వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇండ్లపట్టాలు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం సానుకూలంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లస్థలాలు లభించేలా కృషిచేస్తామని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు చర్చించడానికి త్వరలో సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి, జిల్లాకమిటీ ప్రతినిధులు కేపీ మోహన్, పంజాల శ్రీనివాస్, ఆదిమూలం శ్రీనివాస్, అక్బర్, చంద్రమౌళి, విజయ్, శ్రీధర్, కాప్రా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఉప్పల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నరోత్తంరెడ్డి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

విజయవాడలోని వరద బాధితులకు దుస్తులను పంపిణీ చేస్తున్న ఈసీఐఎల్ చౌరస్తాకు చెందిన సోలీస్ కంటి వైద్యశాల, ఆర్ఎస్ స్టీల్ సిండికేట్ ప్రతినిధులు

ఉప్పల్, సెప్టెంబర్ 25: విజయవాడలోని వరద బాధితులకు ఈసీఐఎల్ చౌరస్తాకు చెందిన సోలీస్ కంటి వైద్యశాల, ఆర్ఎస్ స్టీల్ సిండికేట్ ఆధ్వర్యంలో రూ.5లక్షలు విలువ చేసే నూతన దుస్తులను పంపిణీ చేశారు. విజయవాడలోని రాజరాజేశ్వరపేట, అజిత్ సింగ్‌నగర్‌లో సోలీస్ కంటి వైద్యశాల చైర్మన్ నందనంపాటి రామంజనేయులు, ఆర్ఎస్ స్టీల్ సిండికేట్ ఎండీ బాలమురళీకృష్ణ, పోనూర్ రోహిత్‌ల ఆధ్వర్యంలో నూతన దస్తువులతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుంట శ్రీ గొల్లఅంజనేయస్వామి ట్రస్ట్ ప్రతినిధులు పుల్లారావు, మద్దాల కామేశ్వర్‌రావు, సీతరాంగుప్తా, కిశో ర్, పురుషోత్తం, రఘు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఉంటాం

మల్కాజిగిరి: వరద బాధితులకు అండగా ఉంటామని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగకళాకారుల సంఘం నాయకులు అన్నారు. బుధవారం మల్కాజిగిరిలో ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం కళాకారులు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో అక్షయ్, రాజు, యాకన్న, రమేష్, ఎండి సయ్యద్, శ్రీకాంత్, ఉమేష్, ప్రభాకర్, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు మానుకోవాలి

కాప్రా, సెప్టెంబర్ 25:ఈనెల 26న రవీంద్రభారతిలో నిర్వహించే చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటులో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒంటెద్దు పోకడలను ప్రదర్శించిందని,కమిటీలో రజకసంఘాల ప్రతినిధులకు స్థానం కల్పించకపోవడం సరికాదని తెలంగాణ రజక సంఘాల సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఏఎస్‌రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి విమర్శించారు. బుధవారం ఏఎస్‌రావు నగర్‌లో ఆయన మాట్లాడారు. 26న రవీంద్రభారతిలో జరిగే సభకు, కాంగ్రెస్ నాయకులకు బుద్ధిచెప్పేందుకు రజక సంఘాలు అన్నీ ఏకమై వస్తున్నాయనీ, మంత్రిపొన్నం ప్రభాకర్ ఒంటెద్దు పోకడలకు నిరసనగా తగిన గుణపాఠం చెప్తామని రజకసంఘాల తరపున హెచ్చరిస్తున్నట్టు ఆయన తెలిపారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

జవహర్‌నగర్, సెప్టెంబర్ 25: పోరాటాలతోనే గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతాయని, గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు శ్యామల లత ఆధ్వర్యంలో అక్టోబర్ 6 నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ దళితభవన్‌లో తెలంగాణ గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. గిరిజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని శ్యామల లత కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్, స్వరూప, యాదయ్య, ఎల్లయ్య, రవినాయక్, మల్లికమ్మ, నర్సింహా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్

పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిరస్మరణీయులు

మచ్చ బొల్లారంలో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 25: పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు అన్నారు. బుధవారం మచ్చ బొల్లారంలో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ రాంచందర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ ప్రకాష్, రాజిరెడ్డి,అజయ్‌రెడ్డి, శ్రీనివాస్, రామ్మోహన్‌గౌడ్, రాఘవేంద్ర చారి, రమాకాంత్, సునీల్, లక్ష్మీకాంత్ శర్మ, కరుణశ్రీ, అనురాధ, కవిత పాల్గొన్నారు.

- **రామంతాపూర్:** అఖిల భారత బీజేపీ మాజీ అధ్యక్షులు పండిత్ దీన్‌దయాళ్ జయంతి పురస్కరించుకొని బుధవారం రామంతాపూర్‌లో హబ్సీగూడ డివిజన్ అధ్యక్షుడు హరీశ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాకి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్ పటేల్, ఎల్లాచారి, ప్రవీణ్,రంగరవి,సురేశ్,హరిబాబు,శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- **నేరేడ్‌మెట్:** దీన్‌దయాళ్‌నగర్‌లో పండిత్ దీన్‌దయాళ్‌జయంతి సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మితో కలిసి ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దీన్‌దయాళ్‌సేవ వ్యవస్థాపకులు సోమిరెడ్డి, అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శు లు సూర్యనారాయణ పాల్గొన్నారు.
- **మేడ్చల్:** మేడ్చల్ మున్సిపాలిటీ 9వ వార్డులోని 89, 90వార్డుల్లో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, బూత్ అధ్యక్షుడు విష్ణు గౌడ్, సురేందర్‌రెడ్డి,కిసాన్ మో ర్చా అధ్యక్షుడు సత్యనారాయణ, హన్మంతరెడ్డి పాల్గొన్నారు.
- **కీసర:**కీసర గ్రామంలో పండిత్ దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,ఆంజనేయులు, కృష్ణయాదవ్, రవి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నాం

కీసర, సెప్టెంబర్ 25: కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల రైతాంగానికి దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నామని మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులకు దీర్ఘకాలిక అప్పులు గొర్రెల పెంపకం,మైనర్ ఇరిగేషన్ కోసం రుణాలు ఇస్తామన్నారు. ఆసక్తి గల రైతులు ప్రాథమిక సహకార సంఘంలో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

ఫ్రెషర్స్ పార్టీలో పాల్గొన్న విద్యార్థులు

శామీర్‌పేట, సెప్టెంబర్ 25: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతలను అలవరచుకోవాలని పీపుల్ అండ్ కల్చర్ డైరెక్టర్ డరెన్ క్రాస్ అన్నారు. శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్టలో బుధవారం ఫ్రెషర్స్ పార్టీ అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, డాక్టర్ చేతన, ఏవీపీలు మేఘ, స్రవంతి, కల్చరల్ కో ఆర్డినేటర్స్ ధనవేణి, శిల్పారాథోడ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వరి సాగులో రైతులు మెళకువలు పాటించాలి

శామీర్‌పేట: కేశవరంలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

శామీర్‌పేట, సెప్టెంబర్ 25: రైతులు వరి సాగులో మెళకువలను పాటించి మంచి దిగుబడులను సాధించాలని వ్యవసాయ అధికారి రమేశ్ సూచించారు. మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో బుధవారం వరి సాగును పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. వరి పంట చిరుపొట్ట దశలో ఉనందున ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల పోటాష్ కలిపి చల్లాలన్నారు. అగ్గి తెగులు ఆశించినట్లైతే ట్రైసైక్లోజోల్ 0.60 గ్రాములు లీటర్ నీటిలో లేదా ఇసోప్రొథయోలిన్ 1.5 మిల్లీలీటర్స్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో రమేశ్, ఏఈవో రవియాదవ్, రైతులు అంజిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాజేష్, కృష్ణ, పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ఎన్నో లాభాలు

భూసార పరీక్షలతో రైతులకు ఎన్నో లాభాలని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ పుష్పజిత్ చౌదరి అన్నారు. మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలో ఇక్రిశాట్ ఆధ్వర్యంలో బుధవారం భూసార పరీక్షలు, సూక్ష్మ జీవిలతో సేంద్రియ ఎరువుల తయారీపై శిక్షణ ఇచ్చారు. అనంతరం రైతులకు భూసార పరీక్షల బస్సు(సాయిల్ టెస్టింగ్ ఆన్ వీల్స్)ను చూపించారు. ఈ కార్యక్రమంలో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ లావణ్య, డాక్టర్ చేతన నింజ్, డాక్టర్ లక్ష్మణ్‌రెడ్డి, ఏవో రమేశ్, ఏఈవో రవి, రైతులు బాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

- **మేడ్చల్ రూరల్:** వరి పంటలో రోగాలు గుర్తించి అధికారుల సూచన మేరకు మందులు పిచికారి చేయాలని మేడ్చల్ మండల వ్యవసాయ అధికారి అర్చన సూచించారు. మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్, శ్రీరంగవరం గ్రామాల్లో ఏవో పర్యటించి రైతులతో కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పొలంలో కాండం కుళ్లు తెగులు సోకితే హెక్సాకొనజోల్ 2 మిల్లీ లీటర్ లేదా ప్రాపికొన జోల్ 1 మిల్లి లీటర్, మెడవిరుపు తెగులుకు కానుగామైసిన్ 2.5 మిల్లీ లీటర్, కాటుక తెగులు ఆశించినట్లైతే ప్రాపికొజోల్ 1 మిల్లీ లీటర్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అగ్గి తెగులుకు ట్రైసైక్లోజోల్, పికాక్సీస్ట్రోబిన్ 400 మిల్లీ లీటర్‌ను ఎకరానికి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సుమిత, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

మల్కాజిగిరి,సెప్టెంబర్25:ఇంటి ముందు యువకుడు మూత్రం విసర్జన చేశాడని స్థానికులు దాడి చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం..ఆదివారం నాగిరెడ్డి కాలనీలో ఉండే అజయ్ స్థానికంగా ఓ ఇంటి ఎదుట మూత్రం విసర్జన చేశాడనే నెపంతో స్థానికులు ఆయనపై దాడి చేశారు. దాడిలో అజయ్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం ఓ దవఖానాకు తరలించారు. అజయ్ పరిస్థితి నిలకడగా ఉం దని డాక్టర్ తెలిపాడు. బాధిత కుటుంబ సభ్యులు అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్,సెప్టెంబరు25: మేడ్చల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో వెల్డర్, డీజిల్‌మెకానిక్, రెండు సంవత్సరాల కోర్సులైన టర్నర్, ఎలక్ట్రానిక్స్, మెకానిక్‌లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 28న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ హనుమాన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పాసై, 14 ఏండ్లు పూర్తి అయిన విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరడానికి అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు www.iti.telangana.gov.in అనే సైట్ నందు నమోదు చేసుకొని, ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఇదే ఐటీఐలో చేరడానికి చివరి అవకాశమని ఆయన పేర్కొన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారులను అడ్డుకున్న స్థానికులు

ఉప్పల్, సెప్టెంబర్ 25: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు కొన్ని రోజులుగా ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నారు. ఇందులో భాగంగా కాప్రా టౌన్‌ప్లానింగ్ అధికారులు బుధవారం మల్లాపూర్ శివ హోటల్ నుంచి ఓల్డ్ మల్లాపూర్ వైపు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు.ఈ నేపథ్యంలో స్థానికులు ఆక్రమణలను తొలగించొద్దని టౌన్ ప్లానింగ్ అధికారులను అడ్డుకున్నారు. దీంతో అధికారులు నాచారం పోలీస్‌స్టేషన్‌లో అడ్డుకున్న వారిపై ఫిర్యాదు చేశారు.

డ్రైనేజీ సమస్య పరిశీలన

కాప్రా డివిజన్ సాయిరాంనగర్‌కాలనీ వీధిలో డ్రైనేజీ ముగురును పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజు

కాప్రా, సెప్టెంబర్ 25: కాప్రా డివిజన్ సాయిరాంనగర్‌కాలనీలో స్థానికులకు ఇబ్బందులు కలుగజేస్తున్న డ్రైనేజీ సమస్యను డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు బుధవారం పరిశీలించారు. చాలా రోజుల నుంచి డ్రైనేజీ మురుగు వీధుల్లో పారుతున్నదనీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నదని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ వెంటనే జలమండలి మేనేజర్ రోహిత్‌ను పిలిపించి సమస్య పరిష్కారం కోసం రెండు అడుగుల డ్రైనేజీ లైన్ వేయాలని సూచించి అందుకు సంబంధించిన లెటర్‌ను ఆయనకు వెంటనే ఇచ్చారు.కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్, పవన్, అశోక్‌గౌడ్, రాజు, నాగార్జున, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ భాషా దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రాజశ్రీ మోరే

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 25: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ భాషా హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగాజరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజశ్రీ మోరే హాజరై మాట్లాడారు. జాతీయ సమైఖ్యతను కాపాడడంలో హిందీ భాష పాత్రను, భారత సనాతన సంప్రదాయం, సంస్కృతులతో హిందీ ఉన్న అనుబంధాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. అడవిరాజు, డా. జగన్, కళ్యాణి, బాలత్రిపుర సుం దరి, హరితేశ్వరి, రాఘువ పాల్గొన్నారు.

28, 29 తేదీల్లో డీడీఎంఎస్ కోఫేమ్‌లో సంగీత పోటీలు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 25: ఓయూ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ (కోఫేమ్)లో ఈనెల 28వ తేదీ నుంచి సంగీత పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ వై.రమాప్రభ, ప్రిన్సిపాల్ కె.విజయ ఒక ప్రకటనలో తెలిపారు. 28న సీనియర్, సూపర్ సీనియర్ కేటగిరీలకు, 29న జూనియర్, సబ్ జూనియర్ కేటగిరీలకు కర్ణాటక గాత్ర-వీణ పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆసక్తి గల వారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పోటీల రోజే కళాశాలకు వచ్చి సైతం స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు 94417 68811, 94413 86157 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయం

బాలానగర్, సెప్టెంబర్ 25: శ్రీశ్రీనగర్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మహాసభ కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీఎం పార్టీ జెండాను మండల కార్యదర్శి ఎం.శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమర వీరులకు నివాళులర్పించారు. నూతన శాఖ కార్యదర్శిగా కృష్ణనాయక్‌ను సభ్యులుగా ఎన్నుకున్నారు. శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు సిద్ధమని తీర్మానించారు

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టెంపుల్ రోడ్ ఉప్పల్ బ్రాంచ్ (40981), శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్, ఉప్పల్, హైదరాబాద్-500 039, IFSC కోడ్ : SBIN0040981, ఇ-మెయిల్ : sbi.40981@sbi.co.in
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రశాంత్ నగర్ ఉప్పల్ బ్రాంచ్ (06557), 18-21, ప్రశాంత్ నగర్, ఉప్పల్, హైదరాబాద్-500 039, IFSC కోడ్ : SBIN0006557, ఇ-మెయిల్ : sbi.06557@sbi.co.in

శ్రీమతి చేకూరి ప్రియాంక & శ్రీ చేకూరి సతీష్ కుమార్‌ల యొక్క బంగారు నగల వేలం ప్రకటన

మా రుణగ్రహీతలు **శ్రీమతి చేకూరి ప్రియాంక & శ్రీ చేకూరి సతీష్ కుమార్‌లు** మా బ్రాంచ్ నుండి గోల్డ్ లోన్ పొందారు మరియు వారు సదరు లోన్ మొత్తాన్ని చెల్లించలేకపోయారు. అందువల్ల, సదరు ఖాతాలు NPAగా మారాయని మేము మీకు తెలియజేస్తున్నాము. బ్యాంక్ నిర్దేశించిన సూచనల మేరకు లోన్ తీసుకునే సమయంలో తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు వేలం వేసి రుణ ఖాతాలను మూసివేయవలెను.

వేలం తేదీ & సమయం: 09-10-2024 సా॥ 4.30 గం. నుండి; వేలం జరుగు ప్రదేశం: బ్రాంచ్ ఆవరణలో

క్ర.సం.	ఖాతా నెం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా	NPA తేది	మొత్తం బకాయి	నగల స్థూల బరువు
1.	41869665338 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (40981)	పేరు: చేకూరి ప్రియాంక, చిరునామా: ప్లాట్ నెం. 73, 3వ అంతస్తు, రోడ్ నెం. 2/1, గణేష్ నగర్, చిల్కానగర్ రోడ్, ఉప్పల్-500 039.	26-07-2024	83,994/-	24.50 గ్రా.
2.	42284484336 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (06557)	పేరు: చేకూరి సతీష్ కుమార్, చిరునామా: ప్లాట్ నెం. 73, 3వ అంతస్తు, రోడ్ నెం. 2/1, గణేష్ నగర్, చిల్కానగర్ రోడ్, ఉప్పల్-500 039.	02-08-2024	79,122/-	24.20 గ్రా.

సం/- బ్రాంచ్ మేనేజర్